

దారికి అడ్డుగా కూలిన చెట్లు

2లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 13 ఆగస్టు, 2025 | పేజీలు : 08


## గుడిసె చెదిరే.. గుండె పగిలే..!







**భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు..**
**నీట్ మునిగిన సిపిఐ గుడిసె లు**
**భారీగా ఇళ్లలోకి వరద నీరు**
**జలదిగ్బంధంలో భగత్ సింగ్ కాలనీ , ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి, గొల్ల బుద్ధారం హై స్కూల్**

ప్రజాపక్షం/భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా 12 మండలాలతో పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ ఎర్ర చెరువు లో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన భగత్ సింగ్ కాలనీ గుడిసెలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అదే విధంగా ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి నీటితో నిండిపోయింది. భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం హై స్కూల్ లో భారీగా వరద నీరు రావడంతో పాఠశాల ఆవరణమంతా నీటితో నిండిపోయి చెరువును తలపిస్తుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి.

**గుడిసె చెదిరే.. గుండె పగిలే**
**మునిగిన గుడిసె సెంటర్...**
**భారీగా ఇళ్లలోకి వరద నీరు**

భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కారాల్ మార్క్స్ కాలనీ ఎర్ర చెరువులోని గుడిసె సెంటర్ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భారీగా వర్ధ నీరు చేరడంతో మోకాళ్ళ మట్టువరకు నీటితో నిండిపోయింది. ఏలాంటి నిలువ నీడలేని పేదల ఇండ్లకు భద్రత కరువైంది. గత మూడు సంవత్సరాల క్రితం

తరువాయి 2లో



## యువతకు శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అధికారులు యువతకు శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల ఆర్డీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

**అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి**

అంగన్వాడి సెంటర్లలలో పిల్లలకు అందించే ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవకర్గంలోని సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి విషయంలో రాజీ పడకూడదన్నారు.

**స్మృతి వనం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి**

పాలకుర్తిలోని స్మృతివనం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండ కేంద్రంలోని పాల్కురికి సోమనాథుని స్మృతివనం, ఉద్యానవనం, సాహిత ప్రదర్శన శాల, విగ్రహాలు, స్మారక కట్టడాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మృతి వనం అందాన్ని కాపాడేందుకు క్రమం తప్పని పర్యవేక్షణ అవసరమన్నారు.

**సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మందకృష్ణ మాదిగ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సదస్సుకు ఆ సంఘం జిల్లా అద్యక్షుడు సోమరాజు అధ్యక్షత వహించగా ఆయన హాజరై మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ.6వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, కండరాల క్షీణత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు రూ.15వేలు పెంచి అందజేయాలన్నారు. పేద వర్గాల పెన్షన్‌ను పెంచని ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా అన్యాయం చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 3లోపు సవ్పదించకపోతే 3న హైధరాబాద్‌లో లక్షలాది మందితో జరిగే మహాగర్జన మహాసభతో పెన్షన్లు సాధించేందుకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సునీల్‌కుమార్, యాదగిరిస్వామి, రామ



చంద్రం, ఉప్పలయ్య, యాదయ్య, నరేష్, నగేష్, చిరంజీవి, కిషోర్, వెంకన్న, రవి, రమేష్, వెంకన్న, అంజయ్య, రవీందర్, సుధాకర్, మహేష్, శ్రీధర్, నాగరాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నపిల్లలకు పౌష్టికాహారం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం, ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల సమూల నిర్మూలనకు శ్రీకారం చుట్టాలి. పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి. నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పశువైద్యశాల, తరువాయి 2లో

# విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

### రఘునాథపల్లి కెజిబివి నిర్వాహణపై కలెక్టర్ హర్షం



**ప్రజాపక్షం /రఘునాథపల్లి** :కెజిబివి విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖిలాషాపూర్‌లో గల కెజిబివిని ఆకస్మికంగా తనికీ చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ నిర్వాహణ తీరును పరిశీలించి సంతృప్తి చెందారు. విద్యార్థునీలతో మాట్లాడారు. ముందుగా స్టోర్ రూం పరిశీలించి నిల్వ చేసిన కోడిగుడ్లు, కందిపప్పుతో పాటు వంట సామాగ్రి, కూరగాయలు పరిశీలించారు. వంట గదిని ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదుల్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు, ఎన్ని గంటల వరకు చదువుకుంటున్నారు, ఆటలు ఎప్పుడు ఆడుతున్నారని, స్పోర్ట్స్ పీరియడ్ నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు ఖో..ఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడాలు ఆడుతున్నామని తెలిపారు. క్రీడలల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, విద్యతో పా టు క్రీడల్లోను ఆకస్తి కనబర్చాలని ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ కమిటీ పర్యవేక్షిస్తుందా..బియ్యం బాగున్నాయా.. కోడి గుడ్లు పెడుతున్నారా..రోజు పెడుతున్నారా.. మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా..అది బాగుంటుందా అని అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుంటుందని, స్వచ్ఛమైన తాగునీరు ఫిల్టర్ ద్వారా అందుతుందని, మెనూ ప్రకారమే భోజనం పెడుతున్నారని విద్యార్థులు వివరించగా కలెక్టర్ సంతృప్తి చెందారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, బాగా చదవి మీరు అనుకున్న లక్ష్యం నెరవేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంటన రఘునాథపల్లి తహాశీల్దార్ ఫణికిషోర్, ఎంపిడిఓ శ్రీనివాస్‌లు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ హేమలత పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ ఎం చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ ఎం చంద్రశేఖర్ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. జిల్లాలోని మహాత్మ జ్యోతిభాపూలే రెసిడెన్షియల్ స్కూల్‌తోపాటు బీసీ బాలికల వసతి గృహం, బీసీ బాలుర కళాశాల వసతి గృహం, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు పౌష్టికాహారం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీడీవో కార్యాలయం, కల్వకుంట్ల గ్రామంలోఅంగన్వాడి, ప్రాథమిక పాఠశాల, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం. అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పశు వైద్యశాలను ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో కలెక్టర్ మాట్లాడి బ్లూటంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలన్నీ పరిశీలించి నిజాంపేట మండల అభివృద్ధిపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాల వసతులు, అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులని కొనియాడారు గణితంలో నిష్ణాతులుగా ఉన్నారని చెప్పారు. సామర్థ్యాలు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం, ఎత్తు బరువు వివరాలు తెలుసుకుంటూ అంగన్వాడి పిల్లలు నాణ్యమైన పౌష్టిగా హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఎంపీడీవో, రాజిరెడ్డి, వైద్యాధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాలలోనే దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్**: బీజేపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకు దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్‌లో గత 11 ఏళ్ల కాలంలో 59వేల దౌర్జన్యాలు జరిగాయని డబుల్ ఇంజన్ సర్కార్‌లోనే దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ జిల్లాస్థాయి విస్తృత సమావేశం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ బీజేపి మోపూరిత విధానాలను ప్రజలు ప్రతిఘటించాలన్నారు.జిల్లా అధ్యక్షులు దేవదానం, నాయకులు సుల్తానా, యాదగిరి, శ్రవణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

### అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థి, ప్రజా సంఘాల ధర్నా

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేకమని, ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద టిఎస్ఎఫ్, పిఎస్ఎఫ్, విసికె ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ధర్నాలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కన్నం సునీల్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూనూరు రంజిత్ గౌడ్ తదితర సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలను ఇవిఎం ల ద్వారా నాశనం చేయడంతో పాటు దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్ధతిలో గెలిచి రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల కుంభకోణాన్ని కళ్ళకు కట్టినట్లు బట్టబయలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులన్నీ ఐక్యం కావాలని, ఇవిఎం లు రద్దయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరాల నుండి బ్యాంసెఫ్ లాంటి సంస్థలు ఇవిఎం ల రద్దు కోసం పోరాటం చేస్తున్న దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి అలవాటుపడిన పాలకవర్గాలు ఇవిఎం లను వీడడం లేదని అన్నారు. దేశంలో బలమైన ప్రతిపక్ష స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఐవిఎం లను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆశీర్వాదం, గునిగంటి శ్రీనివాస్, దయాల సుధాకర్, ఇజ్జగిరి సురేష్, జన్ను పద్మ, ఆరేపల్లి త్రివేణి, అడ్లూరి పద్మ, శామంతుల శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు కన్నాల రవి, రామంచశ్రీను, నాగారం మనీతేజ,తదితరులు పాల్గొన్నారు

## బేస్ బాల్ సీనియర్ జిల్లా జట్ల ఎంపిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా బేస్ బాల్ సీనియర్స్ మహిళలు, పురుషుల జట్ల ఎంపిక మంగళవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగింది.వివిధ మండలాల నుంచి సు మారు 100 మంది క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 16 నుంచి 18 వరకు హైదరాబాదు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ పోటీల్లో పాల్గొంటారని బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కల్లూరు ప్రభాకర్ తెలిపారు. సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ సమ్మెట ప్రేమ్ కుమార్, బేస్ బార్ల అసోసియేషన్ బాధ్యులు ఫిజికల్ డైరెక్టర్లు ఆవారి శ్రీనివాస్, తులసి పద్మావతి, సురేష్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండల కేంద్రంలోరి కేజీబీవీ గర్ల్స్ హాస్టల్ మోడల్ స్కూల్ అటాచ్‌లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎంలకు ఔట్‌సోర్సింగ్ పద్దతిలో భర్తీ చేయుటకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కొడకండ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. కొడకండ మండలానికి చెందిన అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 13వ తేదీ సాఫ గంటలలోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 95057 98098 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## టై బెల్ట్ ఐడి కార్డ్స్ పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని సింగరాజుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు పూర్వ చైర్మన్ తాళ్లపల్లి ఐలయ్య, రూ.6వేల విలువగల టై, బెల్ట్, ఐడీ కార్డ్స్ పంపిణి చేయడం జరిగింది. ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని, దాతల సహాయాన్ని విద్యార్థులు ఉపయోగించుకుని, ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులుమాధవితదితరులు పాల్గొన్నారు.

## దారికి అడ్డుగా కూలిన చెట్లు

### స్తంభించిన ట్రాఫిక్

**ప్రజాపక్షం/నెక్కొండ:**సోమవారం రాత్రి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కురిసిన భారీ వర్షానికి మండలంలోని రెడ్ల వాడ గ్రామంలో ఆర్ అండ్ బి రహదారికి అడ్డంగా భారీ వృక్షాలు నేలకూలినాయి దీంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడి వాహనాలు నిలిచిపోయాయి స్పందించిన గ్రామ యువకులు, అన్ని రాజకీయ పక్షల నేతలు, వెంటనే జెసిపి సహాయంతో కూలిన చెట్లను తొలగించి రహదారికి మార్గం సుగ మము చేశారు.

## గుడిసె చెదిరే.. గుండె పగిలే..!

(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలు సుమారు 500 మంది గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షాలకు గుడిసెల్లోకి పెద్ద ఎత్తున నీరు రావడంతో ఇండ్లలో ఉన్న నిత్యవసర సరుకులు ఉప్పులు, పప్పులు బియ్యంతో పాటు అన్ని తడిసిపోయి వరదతో నిండిపోయి ఏమి తినకుండా కనీసం ఇంట్లో వంట చేసుకునే పరిస్థితులు లేక పస్తులుండిపోయి పేదలు ఆకలితో అల్లాడిపోతున్నారు.గూడు చెదిరిపోయి గుండెలు అవిసి పోయి నిలువ నీడ లేక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదిస్తున్నారు. గుడిసె సెంటర్లో సుమారు 500 మంది ఉంటున్న ఈ కాలనీకి రోడ్లు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే ఒక్కరోజు వర్షానికి పెద్ద ఎత్తున నీరు చేరడంతో అనేక ఇబ్బందులు పడ్డారు మరో రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నాయని తెలియడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు కరెంటు లేక చీకట్లోనే మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పేదలకు నివాస గృహాలు నిర్మించాల్సిన ప్రభుత్వాల వైఫల్యంతో ఇలాంటి గుడిసెలు వేసుకొని నిరుపేదలు జీవిస్తున్నారు. వారికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి తక్షణ సహాయం అందజేసి ఆదుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పేదలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి**

**భగత్ సింగ్ కాలనీని పరిశీలించిన సిపిఐ నాయకులు**

జిల్లా కేంద్రంలో ఎర్ర చెరువులో వేసుకుని జీవనం కొనసాగిస్తున్న భగత్ సింగ్ కాలనీవాసులకు ఈ ప్రభుత్వం వెంటనే మౌలిక వసతుల తో పాటు ఇంటి నెంబర్లు పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భగత్ సింగ్ కాలనీ గుడిసె సెంటర్ మునిగిపోవడంతో సిపిఐ నాయకులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్ శ్రీకాంత్ లు పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాసులకు సమాచారం అందించడంతో ఆర్ ఐ రామస్వామి సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. నిరాశ్రయులైన కాలనీవాసులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.

## పేదలకు కాలనీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కార్పొరేషన్

### జలమయమైన పేదల కాలనీలను పరామర్శించిన సిపిఎం బృందం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ ప్రాంతంలోని రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో రాత్రి వర్షం కారణంగా పేదల ఇండ్లకు మీరు వచ్చి జలమయమైందని ఈ కాలనీ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ కార్పొరేషన్ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి నార్త్ ఏరియా కమిటీ సభ్యులు మంద మల్లేశం లు ఆరోపించారు. భగత్ సింగ్ నగర్ కాలనీలో జలమయమైన కాలనీవాసులను మంగళవారం పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా పేదల నివసిస్తున్న కాలనీలు అభివృద్ధి చేయకపోవడంతో వర్షం కారణంగా పలు కాలనీలు జలమయమయ్యాయని, పేదల కాలనీలో అభివృద్ధి చేయకుండా మున్సిపాలిటీ కార్పొరేషన్ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ లో ప్రతి వర్షాకాలం నీటి మునుగుతుంటే అధికారులు వచ్చి కంటి తుడుపు చర్యలు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారని వారు మండిపడ్డారు. వర్షం కారణంగా పేదల ఇండ్లలోకి నీళ్లు వచ్చి నిత్యవసర వస్తువులు ,టీవీలు ,కూలర్లు ఫ్రీడ్జ్‌లు పిల్లల చదువుకునే పుస్తకాలు,బట్టలు తడిసి ముద్దాయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం నాయకులు ఒంటెల, పాపయ్య, జనగం యమున, అలీ కలమ్మ, విరిగిరి విజయ,పాణిగంటి కమల, నామోజు లక్ష్మి , మియాపురం తిరుపతి,బూజగుండ్ల మమత, బండి శ్రీనివాస్, ర్యాకమ్ సుభాష్,సాగర్, పానుగంటి రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న మాధన్నపేట చెరువు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని అతిపెద్ద చెరువైనా మాధన్నపేట చెరువు మంగళవారం మత్తడి పోస్తోంది.. గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువనుండి వరద నీరు భారీగా మాధన్నపేట చెరువుకు వచ్చి చేరుతుండడంతో మంగళవారం మాధన్నపేట చెరువు జలకళను సంతరించుకోని నిండుకుండలా మారి,మంగవారం సాయంత్రం వరకు మాధన్నపేట చెరువు మత్తడి పోసింది. మాధన్నపేట చెరువు కింద సుమారు మూడు వేల ఎకరాల ఆయకట్టు ఉంది, ఈ ఆయకట్టు రైతులు మత్తడి పడుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను మత్తడిని చూసేందుకు తండోపతండాలు వస్తున్నారు. నర్సంపేట పట్టణానికి కూతవేట దూరంలో మాధన్నపేట చెరువు ఉండడంతో, పర్యాటక రంగంగా విశాలవంతంగా ఉండడంతో, మాధన్నపేట కట్టపై శ్రీరామలింగేశ్వ స్వామి ఆలయం ఉండడం, మాధన్నపేట చెరువును మత్తడి పోస్తుండడంతో చూసేందుకు ప్రజలు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తుంటారు.

## మెగా జాబ్ మేళా




**ప్రజాపక్షం/ వరంగల్ :** ఆర్యవైశ్య మహాసభ వరంగల్, హనుమకొండ జిల్లాలలోని అన్ని విభాగాల సంయుక్తంగా మంగళవారం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. వరంగల్ పట్టణంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం మెగా జాబ్ మేళాలో హెచ్ఆర్ పుల్లూరు చందర్ ఆధ్వర్యంలో 43 కంపెనీల హెచ్ఆర్‌లు హాజరై సుమారు 1500 మంది విద్యార్థులను ఇంటర్వ్యూ చేయడం జరిగింది. సుమారు 800 మంది అభ్యర్థులు ఉద్యోగాలను సాధించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ వ్యవహరించగా అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు చకిలం ఉపేందర్, నీలా శ్రీధర్ రావులు హాజరయ్యారు. ఆర్యవైశ్య మహాసభ వరంగల్ కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు, కోశాధికారి గంధె శ్రీనివాస్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు చొల్లేటి కళావతి, గార్లపాటి శ్రీలత, ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డమోహన్ రావు, మహిళా అధ్యక్షురాలు పడకంటి జ్యోతి, అంచూరి విజయ్, ఐత వెంకటేశ్వర్లు, అంచురీ వేణుగోపాల్, దారం శ్రేయాస్ కుమార్, వేలగందుల శ్రీధర్, గార్లపూడి సంతోష్ కుమార్, యాద రవికుమార్, సోమ అశోక్, పుల్లూరి రఘుబాబు, చిన్నాల సురేష్, ఓలం సదాశివుడు, పాల మురళీధర్, అల్లాడి బద్రి, మిత్తింటి సురేందర్ శివ, అనంతుల వీరేందర్, శ్రీరామ్ శ్రీనివాస్, పల్ల పరమేశ్వర్, తాటిపల్లి రాజమణి, తాటిపల్లి సుప్రియ, అల్లాడి అనూష తదితరులు పాల్గొన్నారు. 670 మంది పాల్గొన్నగా 200 మంది ముస్లింలు అపాయింట్మెంట్ లెటర్స్ తీసుకున్నారని, మిగతా వాళ్లు సెకండ్ రౌండ్లో ఇంటర్వ్యూలు ఉంటాయని, వారికి కూడా అపాయింట్‌మెంట్ లెటర్స్ కూడా వేదిక మీదనే అందివ్వడం జరిగిందన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ మండల లోని పర్వతగిరి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బి. బిందు ,బి. గణేష్ ఎంపికయ్యారు. ఈ నెల 16 నుండీ 18 వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరుగబోయే సీనియర్స్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి సెలెక్షన్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వీరిని ఉపాధ్యాయులు నట్టే రవి, పెరుమయ్య , రవికుమార్ ,ఉమారాని , క్రిష్ణ , ప్రభాకర్ ,నాగవర్ధన్ ఫిజికల్ డైరెకక్టర్ అవారి శ్రీనివాస్ అభినందించారు.

## ఉచిత విద్య, వైద్యానికి ప్రజా పోరాటాలే శరణ్యం

### రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**ప్రజాపక్షం/హనుమకొండ :** పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.మంగళవారం అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎఐఎఫ్ డివై ఎఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళిల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొ ఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభు త్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కా ర్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందు కు పాలకవర్గాలు వీలు కల్పించాలని అన్నారు. 1991 లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధా నా రూపకల్పన చేశారని చెప్పారు. ఈ క్రమంలో ప్ర భుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా, వై ద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని, అం దులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజల కు విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లే రని అన్నారు. అన్ని వ్యాపారాల కంటే విద్యా, వైద్య వ్యా పారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని, ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దం డుకుంటున్నా కనీస నిబంధనలను పాటించకపోయినా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్, గడ్డం నాగార్జున, బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కుంభం సుకన్య, నర్ర ప్రతాప్, మంద రవి, కొత్తకొండ రాజమౌళి, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్, రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స సక్సెస్

### యశోదాహస్పిటల్ వస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాళ్ల నరాల్లో రక్తం గ్గడ్డకట్టే (బ్లడ్ క్లాట్) వ్యాధికి యశోద ఆసుపత్రిలో చేసే మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స విజయవంతమైందని ఆసుపత్రి డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండలోని కాళోజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. కాళ్ల నరాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, అయితే చాలా మంది ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తారని డాక్టర్ ప్రభాకర్ చెప్పారు. సరైన సమయంలో చికిత్స అందించకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సమస్యకు మైక్రో సర్జరీ పద్ధతిలో చిన్న కోత పెట్టి, నరాల్లో పేరుకుపోయిన రక్తం గడ్డలను తొలగించే చికిత్స యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉందని ఆయన వివరించారు. జూన్ 14న వరంగల్‌లోని రంగశాయపల్లెకు చెందిన 68 ఏళ్ల సిర్రా సరోజన అనే మహిళకు మెకానికల్ థ్రాంబెక్టమీ చేసి, ఆమెను పూర్తి ఆరోగ్యంగా కాపాడగలిగామని తెలిపారు. ఈ వ్యాధి ముఖ్యంగా నిత్యం కూర్చొని ఉండటం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్ల వల్ల వస్తుందని ఆయన చెప్పారు. కాబట్టి క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం, సిగరెట్, మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స విజయవంతమైన సరోజన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో చేసిన ఆపరేషన్ తర్వాత తాను ఆరోగ్యంగా ఉన్నానని, తమకు సహకరించిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. యశోద ఆసుపత్రి ఇప్పటికే 30కి పైగా ఇలాంటి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసక్తిని చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖిలాషాపూర్ గ్రామశివారులో గల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిర్వహణ తీరును పరిశీలించేందుకు మండల అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా ఉంది అనే దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రఘునాథపల్లి తహశిల్దార్ ఫణికిషోర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి హేమలత, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## బేస్ బాల్ సీనియర్ జిల్లా జట్ల ఎంపిక



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా బేస్ బాల్ సీనియర్స్ మహిళలు, పురుషుల జట్ల ఎంపిక సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగింది.వివిధ మండలాల నుంచి సుమారు 100 మంది క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 16 నుంచి 18 వరకు హైదరాబాదు జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ పోటీల్లో పాల్గొంటారని బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కల్లూరు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ సమ్మెట ప్రేమ్ కుమార్, బేస్ బాల్ల అసోసియేషన్ బాధ్యులు ఫిజికల్ డైరెక్టర్లు ఆవారి శ్రీనివాస్, తులసి పద్మావతి, సురేష్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చినుకు పడితే పిఎం శ్రీ గురుకులపాఠశాలలో చిత్తడే చిత్తడి



**ప్రజాపక్షం / వేలేరు** : ప్రతియేటా వర్షాకాలం వచ్చిందంటే గురుకులపాఠశాలలో చినుకు పడితే చిత్తడిగా మారుతుందని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పి ఎం శ్రీ గురుకులపాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.వర్షాకాలం సందర్భంగా చినుకు పడితే గుకురులపాఠశాలలోని ప్లే గ్రౌండులో నీరు నిలిచి పోవడమేకాకుండా పాఠశాలలోని మురుగునీరు బయటకి వెల్లే పరిస్థితులు లేకపోడమేకాకుండా మురుగునీరు వర్షపు నీరు కలుషితమవడంతోపాటు పాఠశాల ఆవరణలో ఓపక్కన కొన్ని పిచ్చిమొక్కలు కూడా ఉన్నాయని వీటి ద్వారా విషపూరిత దోమలు వృద్ధిచెంది విద్యార్థులకు విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉందని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలు,గురుకులపాఠశాలను అధికారులు,ప్రజాప్రథినిధులు సందర్శించి వెల్లిపోవడమే తప్పా విద్యార్థులు ఆనారోగ్యాలకు గురైతే వారిభవిష్వత్తు గూర్చి ఆలోచించేవారేలేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రథినిధులు గురకుల పాఠశాల సొసైటీ అధికారులు హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పి ఎం శ్రీ గురకులపాఠశాలపై ప్రత్యేకదృష్టిపెట్టి గురుకులపాఠశాలలోని మురుగు నీటిని బయటకు పంపించే ప్రయత్నంతోపాటు వర్షాలకు నీటినిలువ లేకుండా చేసి విద్యార్థులను అనారోగ్యంపాలు కాకుండా చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం / జనగామ:** భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సూచించారు. ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయాలని, జాగ్రత్తలు పాటించాలన్నారు. భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి రెవెన్యూ, పోలీస్, వైద్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గూగుల్ మీట్ ద్వారా గ్రామ స్థాయి నుండి అన్ని శబుాఖల అధికారులతో రివ్యూ చేసి ఆదేశాలు జారీ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు తూచా తప్పక అమలు చేయాలని, ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని విధులను బాధ్యతగా నిర్వయించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ వేయింటేస్ చేయాలని, వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కరెంట్ స్థంబాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, రహాదారుల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలని, శిధిలావస్తలో ఉన్న భవనాల వద్ద సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అన్ని సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, పొంగి పొర్లె వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి శాఖ తమ పరిధిలో గత సిబ్బందితో వెంటనే సమావేశాలు నిర్వయించాలన్నారు. టామ్ టామ్ వేయించి ప్రజల్ని అలర్ట్ చేయాలని, మున్సిపల్ పరిధిలో కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సరిస్థితులు ఎదురైతే వెంటనే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంకు 9052308621 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మున్సిపల్ ఫరిధిలో కంట్రోల్ రూం**

మున్సిపల్ పరిధిలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు పులి శేఖర్ 8317633822, గోపయ్య 9182620979కు కాల్ చేయాలని కోరారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ


**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని విద్యుత్ వినియోగదారులు,ముఖ్యంగా రైతులు తమవ్యవసాయ పోలాలలో,ఇండ్ల వద్ద లూజు వైర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మార్ల సమస్యలు, కొత్త లైన్లు కలెక్షన్లు,లోఓల్టేజి వంటి సమస్యలను పరిష్కరించుకునే అవకాశం బుధవారం వేలేరు మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ప్రజాభిప్రాయసేకరణ ఉంటుంది కనుక మండల విద్యుత్ వినియోగదారులు,రైతులు (సిజిఆర్ఎఫ్) ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుంది కనుక మండలంలోని విద్యుత్ వినియోగదారులు,రైతులు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ఫిర్యాదు చేసుకోవాలని వేలేరు మండల విద్యుత్ శాఖ ఎ ఇ కుమారస్వామి ఓప్రకటనలో తెలిపారు.

## గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సంవత్సరాల తరబడి గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మత్తులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం మండల కమిటీ ఆద్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కొడవటూర్ కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి ప్రయాణకులను కాపాడాలని వారు కోరారు. లేదంటే సీపీఎం ఆద్వర్యంలో రోడ్లను దిగ్బంది స్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, మండల నాయకులు అశోక్, సమ్మయ్య, మురళి, శోభ,సుధాకర్,భాస్కర్,కిష్టయ్యచారి,మల్లమ్మ,తదితరులుపాల్గొన్నారు.

## వట్టేవాగు ప్రవాహంలో హనుమాన్ టెంపుల్



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వట్టే వాగు ప్రవాహంలో నెక్కొండ పంచముఖ హనుమాన్ దేవాలయం. పరిస్థితి ఇలాగే కొనసాగితే వరద ఉధృతికి నెక్కొండ నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి పెట్రోల్ బంకుల దగ్గర మళ్లీ గత సంవత్సరం మాదిరిగా రోడ్డు కొట్టుకుపోయే పరిస్థితి పొంచి ఉంది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ముందస్తుగా నిత్యవసర వస్తువులు మంగళవారం కొనుగోలు చేశారు. అలాగే నెక్కొండ నుండి అలంకాని పేట, వెంకటాపురం, తోపనపల్లి, అప్పలరావుపేట, గ్రామాలకు వెళ్లి రహదారిలో చాలా చెరువుల మత్తడి నీటి ప్రవాహాలను దాటుకొని ప్రజలు వెళ్లాలి. పరిస్థితి ఇలాగే కొనసాగి మంగళవారం రాత్రి కూడా వర్షం కురిస్తే మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం పొంచి ఉంది.

## ప్రెస్‌క్లబ్‌లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని ఫిర్యాదు

### ప్రెస్‌క్లబ్ నిధుల దుర్వినియోగంపై కేసును విచారించాలని వినతి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని మంగళవారం సుబేదారి పిఎ లో ప్రెస్‌క్లబ్ బాధ్యులు, ఐజేయూ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తాము పదిరోజులుగా ఇన్సూరెన్స్ చేయిస్తున్నామని,ఇది చారిత్రాత్మకమని,ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ క్లబ్ చేయని పనిని తమ కమిటీ చేస్తున్నదని, ఈ విషయాన్ని అభినందించకపోగా తమ పై బురదలో జల్లే ప్రయత్నం చేస్తున్నారని, క్లబ్ గోడ కడుతుండగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఆగష్టు 15 న క్లబ్ సభ్యులకు చారిత్రక ప్రకటన చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో కొందరు కావాలని అపోహలు సృష్టించి సభ్యులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో క్లబ్ నిధులను దుర్వినియోగం చేసి నట్లుగా అన్ని యూనియన్లు, క్లబ్ కార్యవర్గం ఉమ్మడిగా నిర్ధారించి, సభ్యత్వం తొలగించిబడి, సుబేదారి పీఎస్ లో కేసు నమోదై ఉన్న తుమ్మ శ్రీధర్ రెడ్డి ఈ మొత్తం గొడవకు కారణమవుతున్నారని తెలిపారు. అక్రమాలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు హామీ ఇస్తున్నామని,ఎవరూ అపోహలను నమవద్దని కోరుతున్నామన్నారు. గతంలో వారిపై నమోదై ఉన్న కేసు ఎఫ్ఐఆర్ కాపీని సైతం ఫిర్యాదు కు జతపరచటం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఐజేయూ, ప్రెస్ క్లబ్ నాయకులు గడ్డం కేశవమూర్తి, తోట సుధాకర్, కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, కొండం రవీందర్ రెడ్డి, సిహెచ్ సోమ నర్సయ్య, వలిశెట్టి సుధాకర్, ఎండీ నయీం, వై. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జిల్లా అధికారుల విచారణ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రాన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం జిల్లా అధికారులు విచారణ జరిపారు. విద్యాలయంలో ప్రత్యేకాధికారి గీత ప్రవర్తన పట్ల పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా అధికారులు సుహాసిని, జీసీడీవో గౌసియా బేగం బాలికలతో విచారణ జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే బాలికల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. విచారణ నివేధిక జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తోపాటు ఉన్నత అధికారులకు నివేధిక అందిస్తామన్నారు. పాఠశాల ప్రత్యేకాధికారి గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్‌ను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/ములుగు:** రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించడంలో పూర్తిగా విఫలమయ్యిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఉన్న కరెంట్ సబ్ స్టేషన్ రైతులతో కలిసి సందర్శించి కరెంట్ సమస్యల మీద అక్కడి అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం చుట్టుప్రక్కల గ్రామాలకు త్రి ఫేజ్ కరెంట్ లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, గత కొన్ని రోజుల నుండి కరెంట్ సక్రమంగా రావడం లేదని, అరకోగా వర్షాలు పడుతున్నాయని పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారని, రాత్రి సమయాల్లో కరెంట్ ఇవ్వడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులతో మాట్లాడిన కూడా మాపైన ఉన్న అధికారులు చెప్పే ప్రకారం కరెంట్ ఇస్తున్నామని తెలుపుతున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే కష్టాలని మండిపడ్డారు. మూడు నెలలు గడుస్తున్న కూడా సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్న కూడా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఎద్దేసిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యంతో ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవని ఆమె అన్నారు. రైతులకు 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని, విద్యుత్ ఇవ్వకపోతే మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, దుర్గం రమణయ్య, కోట సురేష్‌గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలారం దుర్గమ్మ ఆలయంలో దొంగల బీభత్సం



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాయపర్తి మండలంలో దొంగలు బీభత్సం సృష్టించారు. మండలంలోని మైలారం గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం తెలిపారు. తెల్లవారుజామున దొంగల బీభత్సం సృష్టించారు. ఆలయంలోని అమ్మవారి 10 తులాల వెండి నగలను దొంగలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

## బాలిక మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన ఎస్కే కాసిం మహబూబీ దంపతుల కూతురు నాలుగు సంవత్సరాల చిన్నారి ఎస్.కె మొహరీన్, చికిత్స పొందుతూ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సోమవారం మృతి చెందినట్లు, నెక్కొండ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ తన్వీర్ తెలిపారు. చిన్నారికి ఏ వ్యాధి సోకింది అని ఇప్పటివరకు వైద్యులు నిర్ధారించలేదని పోస్టుమార్టం లో కూడా ఎలా చనిపోయినట్టు రాయలేదని ఆమె తెలిపారు.

## రైతు బీమాకు నేడే ఆఖరి రోజు

### ఈనెల 13లోపు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తమ కొత్త పట్టా పాస్‌బుక్‌లతో ఈనెల 13లోపు రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంబికా సోని ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి జూన్ 5 వరకు కొత్త పాస్ బుక్‌లు పొందిన రైతులు రైతు భీమా పథకం 2025 పాలసీలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఈవోలు రైతు భీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని వేగంగా చేపడతారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి

**ఉపాధ్యాయుల గైర్హాజరు పట్ల**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం**





**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని రోగుల హాజరు పట్టిక, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి జరుగుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వ్యాక్సిన్లు, ఇతర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం, పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అసహనం వ్యక్తం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కారణం లేకుండా గైర్హాజరు కావడం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లకు తాళాలు వేసి ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని బాగా చదవాలని సూచించారు. విద్యార్థి లక్ష్య సాధనకు 10వ తరగతి మొదటి మెట్టు అని ప్రతి విద్యార్థి బాగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు. వంటగదిని పరిశీలించి భోజనం ఏవిధంగా ఉందో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సామానులు భద్రపరచడానికి అవసరమైన ర్యాక్ లు అందిస్తామని తెలిపారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిఓ నాగరాజు, ఆర్.ఐ రామస్వామి, హాస్టల్ వార్డెన్ సమ్మయ్య, డాక్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మండల అధికారులతో కలిసి పంపిణీ చేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్సర్ పాషా, ఇంచార్జి జాడి రాంబాబు, స్థానిక తహశీల్దార్ సయ్యద్ సర్వర్ పాషా, ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 9, మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు లక్ష నూట పదహారు రూపాయిల చెక్కులను పంపిణీ చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, ములుగు జిల్లా ఎస్సి, ఎస్టీ, కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోట నాగేష్, మండల కాంగ్రెస్ నాయకులు చిదరీ సుమన్, గుర్రేవుల టౌన్ అధ్యక్షులు మంగళరపు సత్యం, మండల యూత్ నాయకులు పాలకుర్తి శ్రీధర్, జాడి నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వెంకటాపురం సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన ముత్యం రమేష్ ను వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ను వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రధాన సమస్యల గురించి వివరించారు. ప్రజలకు ఫ్రండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, వెంకటాపురం మాజీ ఎంపిటీసీ గార్లపాటి రవి, పశువుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బిజెపితో ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం

**టిపిసిసి సభ్యులు చల్లూరి మధు**



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఎలక్షన్ కమిషన్ మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఓట్లను దొంగిలించి బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని టిపిసిసి సభ్యులు చల్లూరి మధు ఆరోపించారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని రక్షించడానికి కృషి చేస్తున్నటువంటి రాహుల్ గాంధీని ఎలక్షన్ కమిషన్, మోడీ ప్రభుత్వం ఢిల్లీలో అరెస్టును ఖండిస్తూ.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు, సీనియర్ న్యాయవాది చల్లూరి మధు మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ను కాపాడవలసిన ఎన్నికల సంఘం మోడీ చేతిలో ఏజెంట్ గా మారిందని అన్నారు. కంచ చేను మేస్తే కాపలా ఎవరు అనే చందంగా ఎలక్షన్ కమిషన్ ఓట్ల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భారత దేశ ప్రజలను ఎలక్షన్ కమిషన్ చేస్తున్నటువంటి తప్పుడు ఓట్ల లోటుపాట్లను దృష్టికి తీసుకువచ్చారని, వీటికి కమిషన్ సమాధానం చెప్పకపోవడం అనుమానాలకు తావు ఇస్తుందన్నారు. ఒక కర్ణాటకలోని మహాదేవపురం నియోజకవర్గంలో 39690 ఓట్ల దుర్వినియోగం జరిగిందని వివరించారు. ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. ప్రధానంగా జరిగినటువంటి లోటుపాట్లు డూప్లికేట్ ఓట్స్ 11,965, ఫేక్ అండ్ ఇన్వ్యాలీడ్ ఓట్లు 40000, బల్క్ ఓట్స్ ఒకే అడ్రస్ లో 10452 ,ఇన్ వాల్యూడ్ ఫొటోస్ 4132 సంబంధించినటువంటి ఓట్లు అదే విధంగా (ఫామ్ IV) క్రొత్త ఓటు నమోదు 33692 (తప్పుగా)ఓట్లు కర్ణాటకలో నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి లోటుపాట్లను ఎన్నికల సంఘాన్ని పార్లమెంటులో ఓట్ల దుర్వినియోగం పై రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి తరుణంలో భారత దేశ పౌరులు మేధావులు నాయకులు అందరూ ఆలోచించాలని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించవలసి వస్తుందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజల రవీందర్ గౌడ్, మహేందర్, సునీల్ కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాన్ని పోలీసులకు అప్పగించిన రాము



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** భద్రకాళి ఆర్ట్స్ బస్టాండ్ దగ్గర, వరంగల్ జిల్లా రంగంపేటకు చెందిన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు అయిన వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ బాయ్స్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న మునిగాల రాంప్రసాద్, కుమ్మరి సాయి చరణ్ తన విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్లే సమయంలో భద్రకాళి ఆర్ట్స్ బస్టాండ్ దగ్గర ఒక చనిపోయిన వ్యక్తిని చూసి, అక్కడే ఉండి 100 కు పోలీసులకు సమాచారం అందించారు. ఆ అనాథ శవం ను చేరదీసి మునిగాల రాము, ఇతని మిత్రుడు సాయి చరణ్, పోలీసుల సహకారంతో యం.జి.యం హాస్పిటల్ వరంగల్ మార్చురీకి తరలించడం జరిగింది. మునిగాల రాము గతంలో చనిపోయిన వ్యక్తికి అనేకసార్లు ఆహారం అందించాడు. ఈ సందర్భంగా తాను 17 సార్లు రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందికి రక్తదానం చేయడంతో పాటు అనేక అనాథ, వృద్ధాశ్రమాల లో అన్నదాన కార్యక్రమాలు చేయించడం, నిరుపేద పిల్లల చదువు కోసం సహకరించడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మునిగాల రాంప్రసాద్ ను యంజియం హాస్పిటల్ వైద్య సిబ్బంది, పోలీసులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, పులి కిరణ్ కుమార్, మిత్రులు, రంగంపేట కాలనీవాసులు, శ్రేయోభిలాషులు అభినందించడం జరిగింది.

## క్రీడా దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో మంగళవారం నెల్లుట్ల జనార్ధన్ రావు సహకారంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవేందర్ విద్యార్థినులకు క్రీడా దుస్తుల పంపిణీ అనంతరం మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలలో చురుగ్గా పాల్గొనాలని, క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరకంగా దృఢంగా తయారవుతారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఎంఈవో జానకి, పీఎంశ్రీ పాఠశాల హెచ్ఎం రవీందర్, అనిత, ఉపాధ్యాయులు కృష్ణజా, అరుణదేవి, బాల్ థెరిస్సా, వసంత్ నాయక్, నాగార్జున రావు, లక్ష్మి, శైలజ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ మహోత్సవం



**ప్రజాపక్షం/గణపురం:**భారత కేంద్ర ప్రభుత్వం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి భారతీయుడు తమ ఇళ్లల్లో జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని ఐక్యతను ప్రదర్శించాలని తెలియజేసే క్రమంలో హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం కార్యక్రమంలో భాగంగా గణపురం మండల బిజెపి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే జాతీయ జెండాను విశిష్టతను ప్రధాన రహదారిపై ప్రదర్శిస్తూ ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింద ప్రచారాన్ని ఆరంభించిందని ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయుడు జాతీయ జెండాను తమ ఇంటి మీద ఎగురవేయాల్సిన అవసరం ఉందని జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు దేశ సామూహిక గర్వానికి ఐక్యతకు ప్రతీక అని తెలియజేశారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్, నారాయణ స్కూల్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కన్వీనర్ మండల రాజు, సీనియర్ నాయకులు సోమ దామోదర్,దుగిశెట్టి పున్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టి ఇచ్చిన గ్యారంటీలు నెరవేర్చాలి

**బిజెపి మండల మాజీ అధ్యక్షుడు పల్నాటి సతీష్**

**ప్రజాపక్షం/మంగపేట :**తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ పథకాలు అమలు చెయ్యాలని భారతీయ జనత పార్టీ మండల మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలు అంటే ముఖ్యమంత్రి కి భయం పట్టుకుంది అని ఏద్దేవా చేశారు మొన్నటికి మొన్న ఢిల్లీ పర్యటన నుండి వచ్చిక బీసీ రిజర్వేషన్ బీజేపీ మీద నిందా వేయడం సరైన విధానం కాదు అమలుకు సాధ్యం కానీ వాగ్దానాలు గ్యారంటీ లు ఇవ్వడం ఆరు గ్యారంటీ ల పేరుతొ ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పథకాలు అమలు చేయాలంటే బడ్జెట్ సరిపోవడం లేదు మిగులు జలాలు ఉన్నా తెలంగాణ ను అప్పుల పాలు చేసిండు అని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మీదకు నెట్టడం యువతకి మిరిస్తానన్నా రాజీవ్ యువ వికాసం ఎటుపోయే మహిళా భరోసా నెలకు 2500 అమలు కాలేదు వృద్ధుల భరోసా పెంచలేదు ఇందిరమ్మ ఇండ్లు సొంత కార్యకర్తలకు ఇచ్చుకున్నారు. ఉచిత విద్యుత్ వల్లనా రైతుల పరిస్థితి గోరంగా ఉంది ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోకి వెళితే ప్రజలు కాంగ్రెస్ నాయకులని నిలదిస్తారు బుద్ధి చెప్పుతారు డిపాజిట్లు రావు అని ఇప్పుడు రిజర్వేషన్ ల మీద సాకు చూపించి స్థానిక ఎన్నికలు అవుతున్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం: కొండా మురళీధర్ రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం నుంచి కొండా మురళీధర్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32 వ డివిజన్లోని బిఆర్ నగర్, ఎన్ఎణ్ నగర్ , 40వ డివిజన్ డీకే నగర్, 35వ డివిజన్ మైసయ్య నగర్, 38వ డివిజన్ లోని ఖిలా అగర్తలా చెరువు, 27వ డివిజన్ కొండా పటేల్ కాలనీ, 27వ డివిజన్ పెద్ద అండర్ బ్రిడ్జ్ , 28వ డివిజన్ ఎన్టీ ఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీటిని స్థానిక వరంగల్ మున్సిపల్ సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు.

## శ్రీవినాయక నగర్ కాలనీ కమిటీ నియామకం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**వరంగల్ నగరంలోని 33 వ డివిజన్ చిన్నబ్రిడ్జి మేదరివాడ శ్రీ వినాయక నగర్ కాలనీ కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ కి అధ్యక్షులు గా కుర్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా టింగిలికార్ మహేష్, నారాయణదాస్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మియాపురం బ్రహ్మం, కోశాధికారిగా మరికంటి సాంబయ్య, ఉప కోశాధికారిగా దాసరి రాజు, సహాయ కార్యదర్శిగా ఏ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా దొంతుల రమేష్, టింగిలికార్ నాగార్జున, కోడిజుట్టు దేవేందర్, వ్యాంద్ర శ్రీనివాస్, ప్రసాద్, కమిటీ సలహాదారులుగా టింగిలికార్ నరేందర్, ప్రతాపగిరి శ్రీనివాస్, సముద్రాల మైసయ్య, అడ్డగట్ల దేవేందర్ లను ఎన్నుకున్నారు.కాలనీ సమస్యల పరిస్కారం, సంక్షేమమే ధ్యేయంగా ఐదు సంవత్సరాలపాటు కొనసాగుతుందని, త్వరలోపరపతి సంఘంఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్యభట్ట పాఠశాలలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అవగాహన

**ప్రజాపక్షం/ తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) బృందం కమాండర్ భూపేందర్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రథమ చికిత్సపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్య సహాయం ఎలా అందించాలో విద్యార్థులకు వివరించారు. శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల గాయాలు, ప్రమాదాలు జరిగిన సమయంలో సహాయం ఎలా అందించాలో నేర్చుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు చేతులు, కాళ్లకు దెబ్బలు తగిలినప్పుడు, రక్తస్రావం అయినప్పుడు, ఊపిరాడనప్పుడు, ఎవరైనా అపస్మారకస్థితిలో ఉన్నప్పుడు ఏ విధంగా స్పందించాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, విషవాయువులు లీకు అయినప్పుడు, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు, విమాన ప్రమాదాలు సంభవించినప్పుడు, విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు, గాయలకు కట్టుకట్టడం, గుండెకు మసాజ్ చేయడం, వడదెబ్బకు షాక్ అయినప్పుడు, విష ప్రాణాలు కాటువేసినప్పుడు, ఏం చేయాలో చేయకూడదో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఎంఈఓ బుచ్చయ్య, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రెస్ మిత్రులు దూలం శ్రీనివాస్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు రాజమౌళి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం

### వైద్య శిబిరంను ప్రారంభించిన చిన్న జీయర్ స్వామి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ హరిణి ల పూర్తి సహాయ సహకారాలతో వికాస తరంగిణి, ప్రతిమ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న శ్రీమన్నారాయణ రామానుజ స్వామి సంపూర్ణ మంగళ శాసనములతో ఒక సంవత్సరం పాటు దిగ్విజయంగా నిర్వహించే ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరం ప్రతిమ క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ లో మంగళవారం ప్రారంభించారు. స్వామివారి చేతులమీదుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ తిప్పని అవినాష్ (సర్జికల్ ఆంకాలజిస్ట్) మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించి సరైన వైద్యం అందిస్తే రోగి పూర్తిగా కోలుకోగలుగుతారని తెలిపారు.చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ.. వికాస తరంగిణి కార్యకర్తలు సమిష్టిగా గ్రామ స్థాయిలో,మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో విశేషంగా కృషిచేసి ప్రతి ఒక్కరికి క్యాన్సర్వ్యాధి గురించి సరైన అవగాహన కల్పించి, ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొనవలెనని తద్వారా తొలి దశలోనే వ్యాధిని నిర్ధారించుకో గలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్ డైరెక్టర్లు డాక్టర్ తిప్పని అవినాష్, డాక్టర్ మద్ది రాహుల్, డాక్టర్ బోయినపల్లి ప్రతీక్, డాక్టర్ సుమిత్ర, డాక్టర్ అశ్విని, వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ మెంబర్లు భవాని ప్రసాద్, భాస్కర్ రావు, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రెసిడెంట్ రమేష్ గుప్తా, సెక్రెటరీ దయాకర్ రెడ్డి , రాజేందర్ , తిరుమల , డాక్టర్ బచ్చు మురళీకృష్ణ, డాక్టర్ బచ్చు రాధాకృష్ణ , డాక్టర్ వీణ మరియు వికాస తరంగిణి అన్ని బ్రాంచ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు .

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మంగళవారం రోజున ఉదయం 3:00 గంటలకు భారీ వర్షం కురవడం వలన వరంగల్లో పలు ప్రాంతాలు సందర్శించిన సిపిఎం బృందం రామన్నపేట్ శివనగర్ బిఆర్ నగర్ మైసయ్య నగర్ డీకే నగర్ మల్లు స్వరాజ్యం నగర్ లో ఇంట్లోకి నీళ్ళుచూరి బియ్యం బస్తాలు ఇంట్లో సామాగ్రి ఫ్రిడ్జ్ టీవీలు పిల్లల పుస్తకాలు తడిసి ముద్దయి పోవడం జరిగినది. సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు మాట్లాడుత మంగళవారం ఉదయం 3 గంటలకు కురిసిన వర్షానికి వరంగల్ తడిసి ముద్దయింది అనేక మందికి వేళలో నష్టం జరిగినది నష్టానికి కారణం వరంగల్ జిల్లాలో అండర్ డ్రైనేజీ లేకపోవడం 2014లో 2000 కోట్లతో డిపిఆర్ చేశారు కానీ పనులు చేయలేదు 2025 లో 4.175 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేశారు పనులు ప్రారంభించలేదు మంత్రి కొండా సురేఖ వెంటనే తగు చర్యలు తీసుకుని అండర్ గ్రౌండ్ వేయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయలు 50 కిలోల రైస్ బాగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మైసయ్య నగర్ బిఆర్ నగర్ డీకే నగర్, ఎన్ఎన్ నగర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు ఆరూర్ కుమార్ రాజు, సారయ్య, విజయ, రాజమౌళి తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# కాటారంలో వందపడకల ఆసుపత్రి ఏర్పాటు

### రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి



**ప్రజాపక్షం/ కాటారం:** కాటారం మండలకేంద్రంగా వందపడకల ఆసుపత్రి,డిజజిటల్ లైబ్రరీ,మినీ స్టేడియం, ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మంగవారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్‌లో అక్రమ మట్టి దోపిడి జరుగుతుందని అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కైస హజ వనరులు దోచుకుంటున్నారని అన్నారు.గతంలో హ్యూమన్‌రైట్స్ కమిషనవకు వినతి పత్రాం అందించినా ఫలితం లేదని అన్నారు.అక్రమ మట్టి రవాణాపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. యువత ఉపాధి కల్పనకు జబ్ డివిజన్ అభివృద్ధి చేయాలని అన్నారు.ఐదు మండలాల ప్రజలకోసం కాటారం కేంద్రంగా వంద పడకల ఆసుపత్రితో పాటు,మినీ స్టేడియం,లైబ్రరీ ఏర్పాటు చేసి విద్య,వైద్యం అందించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి పోనుగోటి యాదగిరి



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** నూతన పట్టాపాస్ బుక్కులు పొందిన రైతులు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోనుగోటి యాదగిరి ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది జూన్ 5 నాటికి భూభారతి పోర్టల్ లో డిజిటల్ సైన్ చేసిన పట్టారు పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా చేసుకోవడానికి అర్హులని, అలాగే ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని రైతులు 13 వర కు దరఖాస్తు చేసుకోవాలని ఏవో తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 20 07 మధ్య జన్మించిన రైతులు రైతు బీమా కు అర్హులుగా ఉంటారని తెలిపారు. సంబంధిత రైతే స్వయంగా ఆయా క్లస్టర్ పరిధిలోని రై తు వేదికల్లో వచ్చి రైతు దరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు భూమి పాస్ పుస్తకం జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, ప్రతుల తో వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఏవో తెలిపారు.

## లేబర్ కార్యాలయాన్ని వర్ధన్నపేటకు తరలించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** పరకాల పట్టణ కేంద్రంలో ఉన్న వర్ధన్నపేట లేబర్ కార్యాలయాన్ని తక్షణమే వర్ధన్నపేట ప్రాంతానికి తరలించాలని ఎంసీపీఐయూ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు అరుణ్ నాయక్, బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్‌బాబు, సంతోష్, బాలాజీ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాయపర్తి, వర్ధన్నపేటకు సంబంధించిన భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు లేబర్ కార్డుల కోసం, లేబర్ కార్డు ఉన్న వ్యక్తులు వివిధ క్లైముల కోసం సుమారు 80 కిలోమీటర్ల దూరంలోని పరకాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. కేంద్రం ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న లేబర్ కార్డు ప్రయోజనాల గురించి రాయపర్తి, వర్ధన్నపేట ప్రాంత కార్మిక లోకానికి ఏమాత్రం అవగాహన లేకుండా ఉందని తక్షణమే వర్ధన్నపేటకు లేబర్ కార్యాలయాన్ని పరకాల నుంచి తరలించాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల లోకంతో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బలగం బుచ్చయ్య, రాయపర్తి గ్రామానికి చెందిన జగగోని బిక్షపతి, జగనోని అనసూయ, పనీష్‌తండా గ్రామానికి చెందిన కొర్ర మోహన్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం ఫౌండేషన్ బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిది లేతాకుల మధూకర్‌రెడ్డి పరామర్శించి బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో బందెల బాలరాజు, గజవెల్లి ప్రసాద్, రాయపర్తి తాజా మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, గ్రామాధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాం, దేవస్థాన మాజీ డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, ముఖ్య నాయకులు ఐత కుమార్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కోల సంపత్, కుంట రాంబాబు, పెద్దగోని జీవన్, మైస వెంకటేశం, బల్లెం యాదగిరి, నారగోని శ్యాంప్రసాద్, ఉబ్బని మధు, పీరని రాజు, కాశబోయిన రామ్మూర్తి, ఉబ్బని కిషోర్, పిరని రవీందర్, పెద్దగోని సందీప్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, కోల సంపత్, వినోద్,మాజీసర్పంచ్ భూక్య భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు, జిల్లా కార్యదర్శి దినాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ విజేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జండా ను ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్రం రాక పూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోపోసుకున్నదని తెలిపారు.కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలన్నారు.అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు అండ..ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య,నాయకులు కౌశిక్, సూరజ్, అర్సప్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/టేక్మాల్ :** రాష్ట్రంలో యువతను పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపత్యంలో టేపత్యంలో మండల బీజేపీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తమ నేతలను ముందస్తు అరెస్టులు చేయడంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. నిరుద్యోగ భృతితో పాటు, ఉద్యోగ నోటిఫికేషన్లను సకాలంలో విడుదల చేయకపోవడంపై నిరసన తెలిపేందుకు గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే, ఈ కార్యక్రమం గురించి ముందే తెలుసుకున్న పోలీసులు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దిరాములు, మండల అధ్యక్షుడు శంకర్ కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట్ రాజు, జిల్లా యువ మోర్చా సెక్రటరీ మధన్ రెడ్డి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు నవీన్, ఉపాధ్యాక్షులు వినోద్ కుమార్, నాగరాజు, జనరల్ సెక్రటరీ సేనాపతి, మండల నాయకులు అశోక్, వడ్డె రాములు, పట్టణ అధ్యక్షులు మంగలి వెంకట్, బూత్ అధ్యక్షులు రమేష్,అజయ్,శ్రీకాంత్ గౌడ్ తో సహా పలువురు ముఖ్య నేతలను తెల్లవారుజామునే వారి ఇళ్ల వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఈ అక్రమ అరెస్టులను బీజేపీ తీవ్రంగా ఖండించింది. నిరుద్యోగుల పక్షాన గళం విప్పడానికి ప్రయత్నించిన నాయకులను అరెస్టు చేసి ప్రభుత్వం తమ చేతకానితనాన్ని బయటపెట్టుకుందని పేర్కొన్నారు. అరెస్టులు తమ పోరాటాన్ని ఆపలేవని, నిరుద్యోగ సమస్యలపై బీజేపీ పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.



## హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పెద్దమ్మ గుడి కుంకుమార్చనకు వెళ్ళనీయకుండా ముందస్తుగా అరెస్టు చేయడం శోచనీయమని జిల్లా బజరంగ్‌దళ్ విద్యార్థి ప్రముఖు బోలకృష్ణ, విశ్వహిందూపరిషత్ మండల అధ్యక్షుడు బద్దపురం సంగమేశ్వర్ అన్నారు. హైదరాబాదులోని పెద్దమ్మ గుడి కూల్చిన సందర్భంగా మంగళవారం నాడు హిందూ సంఘాల పిలుపుమేరకు పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వాణకు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చింది. కుంకుమార్చనకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలివేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్దమ్మ గుడిని పునర్నిర్మాణం చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు కర్రేల వెంకటేశం, నాయకులు మల్లేశం, నర్సింలు, శివకుమార్, అనిల్ కుమార్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

### డబుల్ బెడ్రూం కాలనీలో కార్డన్ సెర్చ్
### మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్



**ప్రజాపక్షం/మెదక్ :** కాలనిలో అనుమానితులుగా ఎవ్వరైనా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం వెంటనే ఇవ్వాలని మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. పోలీసులు బాధితులకు అండగా ఉండి న్యాయం చేస్తారని పేర్కొన్నారు. ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కార్డన్ సెర్చ్ మంగళవారం మెదక్ పట్టణం పిల్లికోటల్ డబుల్ బెడ్రూం కాలనిలోని ఇళ్లలో తెల్లవారుజామున మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 97 సిబ్బందితో మొత్తం కలిపి 108 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సోదాలు చేశారు. సరియైన పత్రాలు లేని 134 ద్విచక్ర వాహనాలు, 13 త్రిచక్ర వాహనాలు, 2 కార్స్, 1 ట్రాలీ వెహికల్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. దీనిలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.
కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితులు ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు అద్దె వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ మహేష్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో బోధన అభ్యాసన సామాగ్రి మేళా

### మండల విద్యాధికారి సీతారామ




**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ లో మండల స్థాయిలో బోధనాభ్యాసన సామాగ్రి, మేళా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్య అధికారి సీతారామ మాట్లాడుతూ మేళా ప్రదర్శన యొక్క ప్రధాన లక్ష్యాలు, ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధనకు అవసరమైన సామాగ్రిని వినియోగిస్తూ భోజనం చేయాలి, అని ఆయన అన్నారు బోధన అభ్యాసన సామాగ్రిని నిత్యం తయారు చేసుకునే విధంగా సూచన చేయడం జరిగినది. అమూర్త భావనపై అవగాహనకు అవసరమైన సామాగ్రిని తయారు చేసుకుని వినియోగించాలి, అలాగే విద్యార్థుల స్వీయ అభ్యాసనకు అవకాశం పెంచడం, తరగతి సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడంతో తరగతి గదిని ఆకర్షియంగా తయారు చేసుకోవాలని ఆయన సూచించారు . మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుండి టిఎల్ఎం తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని వెల్దుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి యాదగిరి, మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే బిపిసిఎల్ ధ్యేయం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** రైతుల సంక్షేమ మే బీపి సిఎల్ ధ్యేయమని సేల్స్ ఆఫీసర్ హరి గోపాల్ పేర్కొన్నారు. మంగళ వారం కొత్త పల్లి రైతు సేవా సహా కార సంఘం ఆధ్వర్యం లో జరిగిన రైతు మేళా లో ఆయన మాట్లాడుతూ కొత్త పల్లి సొసైటీ రైతులకు నాణ్యమైన డీజిల్, పెట్రోల్ పంపిణీ చేస్తుందన్నారు. రైతుల కోసం తమ సంస్థ వైద్య శిబిరం నిర్వహించిందని చెప్పారు. వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. డీసీఓ కరుణాకర్ మాట్లాడుతూ, కొత్తపల్లి సొసైటీ తమకు వచ్చిన లాభాల్లో రైతులకు వాటా పంచి, ఇతర సొసైటీ లకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. వ్యవసాయ అధికారి నాగ మాధురి మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో యూరియా, క్రిమి సంహారక మందులు వాడొద్దని చెప్పారు. కార్యక్రమం లో అసిస్టెంట్ రిజిస్టార్ ఫయాజోద్దీన్ , సొసైటీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల రెండో విడత శిక్షణా కార్యక్రమం

**–సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈనేష్**

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ రెండో విడతలో భాగంగా 132 మంది అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఈనేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన ఈ 132 మంది ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు. వీరికి 50 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికి తొలి విడతలో 160 మందికి శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇందులో శిక్షణ పూర్తి చేసుకున్న 129 మందిని జిల్లాలోని 20 మండలాలకు కేటాయించామని వీరికి ప్రస్తుతం క్షేత్ర స్థాయి శిక్షణ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

## దేశ్‌పాండే ట్రస్ట్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

**ప్రజాపక్షం/కొండాపూర్ :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో దేశ్ పాండే ట్రస్ట్ ఆద్వర్యంలో ప్రతి ఇంటికి మొక్కలను పంపిణి చేశారు. బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశ్ పాండే ట్రస్ట్ చైర్మన్ నరేన్ దేశ్‌పాండే తన సొంత గ్రామమైన మల్లేపల్లిలో దేశ్‌పాండే ట్రస్ట్ ఆద్వర్యంలో మంగళవారం మొక్కల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి ఒక మామిడి మొక్కను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ యువజన దినోత్సవం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** జిల్లా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో.. బీటీ పడావో కార్యక్రమం భాగంగా వశిష్ట డిగ్రీ కాలేజిలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన జిల్లా మహిళా ,శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ యువత తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని మంచి నడవడికతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. అలాగే మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర వహించాలని అందరూ దీనికి ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిద్ది రెడ్డి, సీడీపీఓ అంజమ్మ, జిల్లా మహిళా సాదికారత కో ఆర్డినేటర్ పల్లవి, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ తదతరులు పాల్గొన్నారు.

## పేకాటరాయళ్ల బైండోవర్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట రజాక్ పల్లి గ్రామల శివారులో గల భవాని ధాబా యందు మూడు ముక్కల పేకాట ఆడిన ఆరుగురు వ్యక్తులను, అదేవిధంగా కల్వకుంట, రజాకపల్లి గ్రామ సరిహద్దులో గల పౌల్ట్రీ ఫామ్ యందు మూడు ముక్కల పేకాటా ఆడిన 6గురు వ్యక్తులను మొత్తం 12 మంది ని సంవత్సరం కాలం పాటు సత్ప్రవర్తన గురించి ఎంఆర్ఓ నిజాంపేట ముందు బైండోవర్ చేయనైనది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము, మీ గ్రామాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన నేరుగా 100కు గాని, డైరెక్ట్ గా గాని తమరికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని నిజాంపేట ఎస్ఐ రాజేష్ తెలిపినారు.

## సదాశివపేట ప్రభుత్వ సామాజిక
# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విధులకు హాజరుకాని డాక్టర్లపై అసహనం వ్యక్తం

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి విధులకు హాజరు కాని కొంత మంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేల ఆ బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్ రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందు సరఫరా స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రి లో పేషంట్లకు అందిస్తున్న భోజన మెనూ ,వంట నాణ్యత పరిశుభ్రతను ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఆహారం రుచి నాణ్యతను పరిశీలించి భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిలా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద ,మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆదారపడుతున్నందున వారికి అందిస్తున్న వైద్య సేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలి

టిపిసిసి ప్రొఫెషనల్ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని టిపిసిసి ప్రొఫెషనల్ కమిటి అధ్యక్షుడు పన్యాల శ్రావణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర్లో ఉన్నాయని,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి,గడప,గడపకు ప్రచారం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, సూర్యవర్మ, సొప్పదండి చంద్రశేఖర్, వంగరి నాగరాజు, కాసాల బుచ్చిరెడ్డి, ముఖ్య కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో రేషన్ డీలర్లు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ఐదు నెలలు నుండి రావాల్సిన కమీషన్ విడుదల కాక ఆర్థిక ఇబ్బందులో కూర్చుపోయారని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ ఎప్రిల్, మే నెలలో మూడు నెలల పాటు ఒకే సారి బియ్యం పంపిణీ చేయడం వల్ల ఐదు నెలల నుంచి రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల కాలేదని తెలిపారు. ఇంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన కమీషన్‌ను ముందుగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన తర్వాత కేంద్రానికి బిల్లులు పెట్టుకునేది. అయితే గత ఐదు నెలల నుండి ఈ విధానంలో మార్పులు చేసి రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ వేరుగా కేంద్ర ప్రభుత్వం కమీషన్‌ను వేరుగా ఇవ్వడం వల్ల డీలర్లు ఇబ్బందులకు గురవుతున్నరని అన్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోవాల్సివస్తుందన్నారు. గత నెలలో ప్రభుత్వం వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల బియ్యాన్ని ఒకే సారి పంపిణీ చేయడంతో డీలర్లు బియ్యాన్ని బద్ర పరిచేందుకు అదనపు గదులు అద్దెకు తీసుకోవాల్సి వచ్చింది. అంతే గాకుండా కార్డుదారులకు బియ్యాన్ని పంపిణీ చేసేటప్పుడు అదనంగా సహాయకులను ఏర్పాటు చేసుకోవడంతో మరింత ఆర్థిక భారంపడింది. ప్రభుత్వం వీటికి ఎలాంటి బిల్లులు చెల్లించలేదు. ప్రస్తుతం సెప్టెంబర్, బియ్యం దుకాణాలలో దింపుకోవడానికి హమాలీలకు చార్జీలు కూడ డీలర్లు బరించే పరిస్థితిలో లేరని అన్నారు. ఈక్రమంలో ప్రభుత్వం నుండి రావాల్సిన కమీషన్‌లు రాక ఆర్థిక ఇబ్బందులో పడ్డారని, ఇకనైన ప్రభుత్వాలు స్పందించి ఒకే సారి ఐదు నెలల కమీషన్ వచ్చె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే గాకుండ బియ్యం పంపిణీ పూర్తికాగానే ప్రతి నెల కమీషన్ డీలర్ల అకౌంట్‌లో పడేవిధంగా చొరవ చూపాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## రైతులకు రైతు బీమా తప్పనిసరి

ఆత్మకమిటీ చైర్మన్ వై.ప్రభు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** రైతులు తప్పనసరిగా రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఈ రోజుతో గడువు ముగుస్తుందని కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆత్మకమిటీ చైర్మన్ వై ప్రభు తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు ఈ రోజ సాయంత్రంలోగా తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు వేదికలో కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాసుపుస్తకం, ఆదార్ కార్డు జిరాక్స్, నామిని ఆదార్ కార్డు జిరాక్స్ జతపరిచి మండల వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని తెలిపారు. రైతులందరు సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని ప్రపంచ చరిత్రను మన చేతిలో చూసుకునే విజ్ఞానమని అని సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడలం లింగమూర్తి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రంథాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని భారతదేశపు గ్రంథాల పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ పుట్టిన రోజు సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో హుస్నాబాద్ పట్టణంలో నూతన గ్రంథాలయ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్‌ను విద్యాలయ కేంద్రంగా మార్చుతామని పేర్కొన్నారు. గ్రంథాలయలను వినియోగించుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నందిగామ, భానూర్, క్యాసారం గ్రామాలను
## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** నందిగామ, భానూర్, క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరతగతిన భూమి చేయాలని పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామ పంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం, గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్ ఇంద్రేశం, మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్లాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిఫల్ పరిదిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల ఆక్రమాలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ సక్సెస్

జెఎసి చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్



**ప్రజాపక్షం/చేర్యాల :** నేటి విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతంగా కొనసాగడం ప్రజల ఆకాంక్షకు నిలువెత్తు నిదర్శనమని, సహకరించిన విద్యాసంస్థల యజమాన్యలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం జేఏసీ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా సంపూర్ణంగా విజయవంతం కావడంతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల కొండాపూర్, కూటిగల్ తండాలు మొదలుకొని గురువన్నపేట తపాస్‌పల్లి వరకు పల్లెల నుండి పట్టణాల వరకు నాలుగు మండలాల పరిధిలోని 115 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో యజమాన్యాలు, విద్యార్థులు వంద శాతం సంపూర్ణంగా సహకరించారని, దాదాపు పరోక్షంగా మద్దతు పలికిన 30వేల మంది తల్లిదండ్రులకు, విద్యా సంస్థల యజమాన్యాలకు ప్రతి ఒక్కరికి జేఏసీ కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను ప్రజల ఆకాంక్ష కోణంలో చూడాలి తప్ప ఓట్ల కోసం, రాజకీయ కోణంలో కాకుండా ఎలాంటి కాలయాపన చేయకుండా ప్రజల తక్షణ అవసరంగా గుర్తించి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్‌రెడ్డి, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, ఆరుట్ల లింగం, సత్తాల మహేష్, పరమేశ్వర్, లింగంపల్లి బాబు, మద్దూరి కనకయ్య, బండారి సిద్దయ్య, కత్తుల లక్ష్మారెడ్డి, శనిగరం శ్రీనివాస్,అంజయ్య, శ్రీకాంత్, పల్ల ఆంజనేయులు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సంగెం మధు

మండలంలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏఐఎస్ఎఫ్ పని చేస్తుందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్‌తో కలిసి ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని లక్నో బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగష్టు 12న ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు చదువుతూ పోరాడు అనే నినాదంతో విద్యారంగ సమస్య పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్, సాయి, అరుణ్, రాము, రాజు,మణిదీప్,శంకర్,రమ్య,ప్రవళిక,నాగలక్ష్మీ,మమత,అక్షయ,లక్ష్మీ ప్రియ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.